సాహితీస్రవంతి

సాహిత్య రచన-ప్రక్రియలు

ఆత్రేయ అన్నదొక అలంకారికుడు. సాహిత్యం నియమరహితమనీ, అనన్య పరతంత్రమనీ, రాజకీయాలలో సంపూర్ణ స్వాతంత్ర్యం వంటిదే సాహిత్యంలో ఈ నియమం దిక్కారం. ఈనాడు మనకు రాజ్యాంగం పరతంత్ర స్వతంత్రతను ప్రసాదించి, కాని సాహిత్యంలో మాత్రం ఈ సంపూర్ణ స్వాతంత్ర్యం కనబడకుండా ఉంది. పైగా అన్యవిరతంత్రమైన అనుకరణలే ఉత్తమ సాహిత్యంగా చలామణి అవుతున్నాయి. గతాను గతికంగా పాతవంతాలో ప్రయాణం చేస్తున్నవారే ఈనాడు అధిక సంఖ్యలో అగపడతారు. సంప్రదాయ సంరక్షకులని వీరి భక్తులు వీరిని కీర్తిస్తూ ఉంటారు. సాహిత్యంలో ప్రయోగాత్మకమైన ప్రక్రియలు చేసి చూపించేవాడు ఏరీ, ఏరీ. ఎక్కడ, ఎక్కడ అని వెతుక్కోవలసి వస్తోంది.

వైస్కుకి ప్రయోగం ప్రాణంలని అందరూ గుర్తిస్తారు. కాని ఈ సత్యం, ఈ సూత్రం సాహిత్యానికి కూడా వర్తిస్తుందని గుర్తిస్తున్న వారు చాలా తక్కువ సంఖ్యలో వున్నారు. నిత్య నూతన ప్రయోగాల వల్లనే సాహిత్యం కూడా సైన్సులగానే అభివృద్ధి చెందుతుంది. పాత ప్రక్రియలనే నటుకు కూచుంటే సైన్సయినా, సాహిత్యమైనా స్తంభించి పోక తప్పదు.

కాలప్రవాహం

మన పూర్వులు కాటాకులమీద గుటుంబో సాహిత్యాన్ని సృష్టించారు. కాని యీనాడు ఎంతటి పూర్వాచార పరాయణులైనా కాగితాలూ, కలాలూ ఉపయోగించక తప్పదు. బెర్నార్డ్‌షా తన నాటకాలను షార్ట్‌హాండులో రాసుకునేవాడు. నేటి అమెరికన్ రచయితలు సైన్ రైటర్లనూ, టెలిఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. కాలంతో బాటు మన అవసరాలూ, అదాలూ మారుతూనే ఉంటాయి. కాలం ఎవరి వదుపాయంకోసమూ ఒక క్షణకాలమైనా ఆగిపోదు. మారిపోతూనే ఉంటుంది. ఈ మార్పుని ఆహ్వానిస్తేనే అభివృద్ధి. సర్వకాలాలకూ పరిపోయే నియమాలు ఏనాడో మన పెద్దలు నిర్ణయించి వెళ్లారనుకోవడం భ్రమ.

ఉదాహరణకు నాటక రంగాన్ని చూడండి. కటినటులు ప్రేక్షకులకు పృష్ఠ భాగం చూపించకూడదని తరతరాల్నుండి వస్తున్నది. కాని ఈనాటి ఆధునికుడి వద్దకొచ్చేసరికి నాటకరంగంమీద ఈ నియమాన్ని పాటించడం సాధ్యపడుతుందా? ఒక వేళ ఆనుపవు దీసాలతో నాటకరంగాన్ని పెరిగించేవారు. కాని ఈనాడు ఎంత చిన్న నాటక సమాజమైనా విద్యుత్శక్తివాడక తప్పదు. విన్న మొన్నటిదాకా శ్రీ పాత్రలను పడుపులే దర్శించేవారు. ఇప్పుడా ఆచారం ఏమయింది?

సాంకేతిక సదుపాయాలు

నాటకరంగం ఈనాడు టెక్నికల్‌గా ఎంతో అభివృద్ధి పొందింది. కాని రచన ప్రక్రియలతో ఈ అభివృద్ధి ఎంతవరకు ప్రతిబింబిస్తోంది? ఏడేడా నాటక కళాపరిషత్తులు పండుగలు జరిపిండుతూనే ఉన్నాయి. సమావేశాలు మండిపడుతూనే ఉన్నాయి. ఆ వివరాలను పత్రికలన్నీ ప్రకటిస్తూనే వున్నాయి. కాని ఈనాడు అందుబాటులోవున్న సాంకేతిక సదుపాయాలన్నింటిని సంతరించుకోగలిగిన నవీన నాటకం ఏదీకనబడదు. పారిశ్రామికంగా మన సమాజం ఇప్పుడిప్పుడే విప్లవం పొందిస్తోంది.

కాని ఈ విప్లవం ఇంకా రచనా ప్రక్రియలో నికి సమకూడలేదు. మనదేశంలో భూస్వామ్యయుగం పూర్తిగా అంతరించనంత కాలం దాని అవశేషాలైన అవలక్షణాలన్నీ మన సాహిత్యాన్నేకాదు, సమస్త జీవితాన్ని పీడించక తప్పదు.

కాస్యేసు నాటకం రమ్యం - అనీ, నాటకాలంతహి సాహిత్యం-అని నాటకాన్నే సర్వోత్కృష్టమైన సాహిత్యరూపంగా గుర్తిస్తూ, మొట్టమొదటగా నాటకరచనలో నూతన ప్రక్రియలను గూర్చి చర్చిస్తాను. ఇతర దేశాలలో, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో నాటకరంగం శిఖరాగ్రస్థాయి దేనుకుంది. న్యూయార్క్ నగరమీద ఒకే నాటకం వరసగా మెయ్యిరాత్రు లాడడం పర్వసామాన్యమైన విషయం. అలా కనీసం మెయ్యిసారైనా అడకపోతే అది లాభసాటి వ్యాపారం కాదని అద్దుటి పెట్టుబడుదారు అంటారు. పోతే ఇక్కడ మద్రాసులో కనీసం నూరురోజు లాడిన తమిళ నాటకాలు చాలా వున్నాయి. ఈ మాట తెలుగు వాచక రంగం గురించి చెప్పుకోగలిగిన రోజు సుదూర భవిష్యత్తులో నా కెక్కడా కనబడదు. ఈ సందర్భంలో ఒక చిన్నకథ చెప్పనియ్యండి.

"పాతాళమున కేగి ప్రతుకవచ్చునటన్న
బలిదక్రవర్తి నన్ బదిలియిచ్చు....."

అనే గయోపాఖ్యానంలోని పద్యాన్నే ఒక ఘనాపాఠి నటుడు చదువుతున్నాడట. అయితే, పాతాళమున కేగి అన్నప్పుడు తన చేతిని మీదికి చూపుతూ నటించాడట. ఈ సంగతిచెబుతూ ఒకమిత్రుడు - చూడండి మనవాళ్ళ నటనస్థాయి ఎలా వుందో - అని హేళనచేశాడు. కాని అంత ఘనాపాఠినటుడైతే అతడు చేసిన నటన సమంజసమైనదే అయి వుంటుందని నాకనిపించింది. కాబట్టి ఇలాంటప్పుడు నేను సమర్థిస్తాను. పాతాళమున కేగి అంటూ అతగాడు పైకి చూపించడంలో తప్పేమీలేదు. ఎంచేతంటే అతడున్న ఆంధ్ర నాటకరంగం అంతకన్నా అధోగతిలో ఉంది. అందుకే అతడు మీదికి చెయ్యి చూపించాడు. అన్నాను.

ఏకాంకికలు

తమషోసం అలాగన్నానేకాని తెలుగు వాచక రంగంమీద నాకు పరిపూర్ణ విశ్వాసం ఉంది. కన్యాశుల్కంవంటి నాటకాలు ఏకాలలో నైనా బాలా అరుదుగా ఉంటాయి. 'ముసలమ్మ గుడ్', 'మా భూమి' వంటి నాటకాలను గురించి మనం సగర్వంగా చెప్పుకోవచ్చు. కాని మన రచయితలు పెద్ద నాటకాలకంటే ఏకాంకిక విషయంలోనే ఎక్కువ ప్రజ్ఞ చూపిస్తున్నట్టుగా నాకు తోస్తుంది. పెద్ద నవలలకంటె కథానికలలోనే తెలుగు ప్రతిభ ఎక్కువగా ద్యోతక మవుతున్నట్టు. బృహత్కావ్యం కంటే ఖండకావ్యంతోనే పరిణతి సాధించినట్టు.

ఇప్పటికీ నాకనిపిస్తుంది. తక్కని నాటకాల కంటె మనకి సమర్థులైన నటులే ఎక్కువేమో అని. ఆ రోజుల్లో యడవల్లి, సంజీవరావు, వి. యస్, ఆర్, మొదలైన నటులు వచ్చునాటకాలకు కూడా ప్రాణం ప్రోశారు. ఇప్పటి నటీనటులుకూడా ఈ సంప్రదాయాన్నే నిలబెడుతున్నట్లుంది. ఎవరు ప్రవర్తించినా రక్తి కట్టే నాటకాలు కంటే దేన్నైనా ప్రవర్తించినా రక్తికట్టించే నటీనటులే తెలుగు దేశంలో ఎక్కువమంది ఉన్నట్టుగా నాకు తోస్తుంది.

నాటక రచనలే అంతరంగా ఉన్న మన తెలుగు నాట నూతన ప్రక్రియలకోసం వెదకబోవడం శ్రమపడ్డానికి వనిగా నాకు తోస్తుంది. ఇదివరకే ఎవరికీ బోధపడని సత్యం లేదు అందరికీ అందుబాటులోనికి వస్తుంది. కవిత్వంలోనే ప్రయోగాలన్నీ ఆ సత్యాన్ని అన్వేషించడం కోసమే. ఏ రూపురేఖలనైనా కవిత్వానికి వర మార్థం ఆ సత్యాన్ని దాటించడమే.

వచనానికీ కవనానికీ మధ్యగల సన్నని రేఖ తడుచుకుపోయిన ఈ రోజుల్లో ఏది వచనం ఏది కవనం అని మనం నిదారించ నక్కర లేదు. వెనకటి కొలాయన బోధపడే దంతా వచనం. బోధపడని దంతా కవనం అని సూక్ష్మంగా చెప్పివారేకాదు. కాని ఇప్పుడు వచనమే కవనమై బోధపడనిదానిగా మారిపోతోంది. దీన్ని బోధ పరచుకోవాలంటే మన పాత సుకోదనాలను పారవెయ్యక తప్పదు.

జేమ్స్ జాయిస్ వచనంలోనే రచించిన 'యులిసిస్' అనే నవల ఎవరికీ ఇప్పటికీ బోధపడని విధంగా సాగింది. అది వెలువడిన తొలిరోజుల్లో అనేకాలు, కాని ఈనాడు యులిసిస్‌లో బోధపడనివంటూ ఏమీలేవు. ఆ తర్వాత ఆతడు 'ఫిన్స్ గన్స్ వేక్' అనే నవల వ్రాశాడు. దాన్ని నవల అనడంకంటే ఆదాక అది మధ్యాంతరహితమైన స్వప్నం అంటేనే బాగుంటుంది. కవిసం యులిసిస్‌లోని భాషనుఇంగ్లీషుగా గుర్తిస్తాము. కాని ఫిన్స్‌గన్స్ వేక్‌లో వచనంలోని ప్రధాన భావల్నింటి కంగలుగా కనబడుతుంది. నవలా రచన ఫిన్స్‌గన్స్ వేక్‌లో పరాకాష్ఠ అందుకున్నదని చెప్పవచ్చు.

నేనింతకుముందే చెప్పినట్లు తెలుగులో చెప్పుకోదగిన నవలలు బహుతోక్కిడ్డి. జీవితమంత విశాలమైన పునాదిమీద ఆకాశాన్ని చుంబించే హర్మ్యం వంటివి నా దృష్టిలో నవలంటే. టాల్ స్టాయ్ వ్రాసిన 'వార్ అండ్ పీస్'ను ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చును. చిత్రలేఖనంలో ఉద్యచిత్ర రచన ఎలాంటిదో సాహిత్యంలో నవలా రచన అటువంటిది. చిన్న చిన్న జీవితఖండాలను కథావస్తువుగా తీసుకుని అల్లిన నవలలే తప్ప సమగ్రాంధ్ర జీవితాన్ని వాక్చిత్రింపజేసే నవల కానరాకుండా ఉంది.

బహుశా మన ఆంధ్రుల ప్రకృతి మితియే దర్ పెయింటింగ్‌లో కనబడుతుందనుకుంటాను. అందుకే కథానికారచనలో మనవారు అందెవేసిన చేతులని చెప్పవలసి వస్తుంది.

నన్ను ఇలాగే ఉండనియ్యండి

రచన: "భామ"

నైలాన్ వస్త్రాలు ధరించలేను: అని ప్రదర్శించే
నగ్న స్వరూపాల్ని సందర్శించి సంతోషించలేను;
బజార్లన్నవెంట హావభావాలు చేసే
కృత్రిమ వక్షోజాల చూచుకములను చూసి మురిసిపోలేను.
పెర్లిన్ చొక్కాల జేబుల పల్చని తెరల్లోంచి తొంగిచూసే
తెల్ల కాగితాల మడతలమీద పై పొరగా వున్న
పచ్చ నోటును చూసి మచ్చిక చేసుకోలేను;
అచ్చమైన స్వచ్ఛమైన నాగరికత
ఇంచక్కటి ఆ జేబులోనే ఉందని
అదిరిపడనూలేను; ఆదరించనూలేను;

కాలకూట విషం పుక్కిటపట్టి
ఎదుటి వాడిమీద లేనెతుంపరలు చిందించలేను;
అగుపించినవాడి మీదల్లా ఆప్యాయత ఒలకబోయ లేను,
అగుపించకుండా పోగానే వాళ్ళ వెనకాల గోతులు త్రవ్వలేను;
అనర్హులకు అమృతాన్నీ, అర్హులకు అమృదాన్నీ
వడ్డించనూలేను; వారు అరగించలేదని దండించనూలేను;
కొంపలో కుండలు దింకిలు కొడుతూంటే
జరీమడతలు సలక్కుండా
బజార్లో పచార్లూ చెయ్యలేను;
కుర్చీలో పడుక్కుని తానిరాగాలూ తియ్యలేను;

రోజువారీ వడ్డీలకు అప్పులుతెచ్చి
మేజువాణీలు చెయ్యలేను;
అసలు నాపేర నమోదుకూడాకాని పొలంమీద
బదేజు రాగానే తీర్చేస్తానంటూ
హైర్లాసుగా అప్పులుచేసి ఎగ్గొట్టలేను;
చేసిన అప్పు తీర్చమని అప్పులాళ్ళడిగితే
డొక్కచీరేస్తానని, చీరి ఎండేస్తానని,
అప్పిచ్చినవాణ్ణి పట్టుకుని అదరగొట్టనూలేను;

కన్నవారూ, ఉన్నఊరూ, మన్నప్రజా
కలికంలోకి కూడా కనపడ కూడదని,
సన్నకొయ వాళ్ళంతా చవటలని,
మిన్నగా కనపడే వాళ్లే మహోన్నతులని,
అనలేను; ఎవరేనా అంటే వినలేను;
"ఫలానా 'వి. ఐ. పి.'గారు మాకు బీరకాయపీచు గనక
కనిపించిన వాళ్ళంతా 'కవడ్‌దార్!' 'అడేరావ్!'" అనే
గ్రామసింహాల గర్జనలకు బెదరలేను;
అంధకూ వారి ఆధిక్యాన్ని గుర్తించలేదని
ఎంతగానో కుమిలిపోయే వారి పదనారవిందాలను
తిలకించి జాలిపడకుండా ఉండలేను;

ఇదే సభ్యత అయితే
ఈ సభ్య సమాజంలోపడి సతమతమవలేను—
నన్ను సభ్యత ఎరుగని వానిలాగే ఉండనియ్యండి;

ఇదే నాగరికత అయితే
ఈ నాగరికతా నరకకూపంలో మండూకాన్నై మనలేను—
నన్ను అనాగరికుడుగానే ఉండనియ్యండి;
ఈ సభ్యతా విషవలయంలో చిక్కుపడి పోకుండా
ఈ నవ నాగరికతా వ్యామోహంలోపడి కొట్టుకుపోకుండా
నన్ను ఇలాగే ఉండనియ్యండి;
నన్ను ఇలాగే ఉండనియ్యండి;

ఇదే పాండిత్యం ఖండకావ్య రచనలలో కూడా కనబడుతుందని ఇదివరకే చెప్పాను. కవిత్వంలో ఎన్నెన్ని క్రొత్త ప్రక్రియలు కనబడుతున్నాయో దాదాపు అన్ని ప్రక్రియలూ కథానికలలో కూడా కనబడుతున్నవి. అధిక వృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో వెలువడుతున్న కథానికలలో ఇంచుమించు ప్రతిదీ మైన పరిణతిని మన కథానికా రచయితలు ప్రదర్శిస్తున్నారు.

సినీరంగం

యాంత్రిక నాగరికత ప్రబలరూపుతున్న కొద్దీ కళలు కూడా అధికాధికంగా యంత్రాల సహాయం తీసుకుంటున్నాయి. ఈ విషయంలో సినిమాలంటే అగ్రతాంబూలం. కాని సినీరంగంలో సాహిత్యం అనే కాంగాలంటే ఒక ఉపాంగం మాత్రమే. ప్రయోగాత్మకమైన తలన చిత్రాలలో మాత్రం సాహిత్యపు విలువలదే పైచేయి. కవితా హృదయం లేకపోతే నూతన భావాలతో పొంగిపొరలే కొత్తచిత్రాలు రాలవు. వ్యాపారపద్ధతులకు అంకితమైన సినీరంగంలో గతానుగతికత్వం తప్ప ప్రయోగశీలత కనిపించదు.

కాని రేడియో అలాగాకదు. ఇందులో ఎన్నో ప్రయోగాలు చెయ్యడానికి అవకాశం ఉంది. రేడియో నాటిక ఒక సరిక్రొత్త రచనాప్రక్రియ. శ్రవ్యకావ్యం అనే నిర్వచనానికి అన్నివిధాలా సరిపోతుంది. రేడియో నాటిక, అటువంటి నాటికలు ఈనాడు అన్ని భాషల్లోనూ అసంఖ్యాకంగా వెలువడుతున్నాయి. ముఖ్యంగా తెలుగుభాషలో.

(ఆల్ ఇండియా రేడియో సౌజన్యంతో)

కార్టూన్ కథలు

తిండిగింజల కథ

ఒక అమెరికా దేశపు భూస్వామి ఉదయం వలపోరం చేస్తూ కూర్చునిఉండగా ఆయన కొడుకు వినుకుగా వచ్చాడు.

"ఏమిటిదాన్నా ఆ ధాన్యం మీద పాడయి పోయినదీ, పందులకు పోస్తే అవి అసలు ముట్టేపెట్టడం లేదు," అన్నాడు.

తండ్రి తినే తిండి అని వినుగా చూశాడు కొడుకు వంక. "నీకు వీళ్ళయితే వచ్చినయ్ ఎందుకు? తెలివితేటలు మాత్రం తొక్కిగా లేవురా నీదగ్గర!" అన్నాడు. "పాపం అవేలా తింటున్నాయని పోలావురా ఆ ముక్కి పోయిన గింజలు వాటిముందు!" అని చివాలేగాడు తండ్రి.

"మరెందుకు వాటివింకా దాచిపెట్టడం? అవసరంపోతే సరిపోదూ?" కొడుకు.

"ఎందుకు సరిపోదు?" విగ్రహగా నవ్వాడు, కొడుక్కేమీ అర్థంకాలేదు. గుడ్లప్పగించి చూశాడు తండ్రివైపు.

"చెప్పానుగా నీకు తెలివితేటలు సున్నా అని!" ఇంకా బిగ్గరగా నవ్వాడు తండ్రి.

"అయితే అని నేనసిన్నిబాలిస్టా దాదానని నీ వుద్దేశ్యం? బొనా!" కొడుకువంక సూటిగా చూస్తూ "ఉండనిస్తారా చిట్టితండ్రీ! వాటిని నీ ఇరిచూకో పడిచ్చా. నాకు ఇండియాలో మనుష్యులకి తిండి దొరకటంలేదటగా! వాళ్ళు నంతోషిస్తారు పాపం మనకు సహాయం చేశామనగా తిరిగి తిండిలో వద్దారు తండ్రి.

కొడుక్కర్థమైంది అర్థమైంది: పి. యల్. 480 అంటే ఏమిటో!

సహాయంగాడి వ్యాపారం

స్త్రీ పొడుగువాళ్ళంతా చూశావా ఎలా బలపడిపోతున్నారో!" గోడ్ల గిల్లుకుంటూ కూచున్న ఆసామి దగ్గరకొచ్చి అన్నాడొక నేస్తం.

"ఏంచెయ్యనై రేం!" "ఇదిగో ఇదందుకో" అని ఒక తుపాకి అందించాడు నేస్తం. "దేనికిదీ!" అడిగా దాసామీ.

"వాళ్ళని కొంచెం దడాయించి బ్రతకొచ్చు" తుణంతట్టాడు నేస్తం.

సహాయంగాడి సహాయానికి పొంగిపోయి ఠంకలెగరేసి అతని నలహాల నమలాలో పెడుతున్నాడాసామి.

"వాడి బెడద మీకెక్కువగా వున్నట్టుందే" అంటూ ఇరుగు పొరుగులదగ్గర చేరాడు నేస్తం. "కాదా మరి!" ఇదంతా వీ దలపే నన్నట్లు దూకాడు వాళ్ళు. "అయాం వెరీ సారీ!" కథ ఇటు మళ్ళుతుందనుకోలేదు. నేనేదో అనుకుంటే, ఇంకేదో అయిపోతుంది. పర్వాలేదులెండి, నేనున్నానుగా మీకేం భయం? ఏమంటా నన్నేదో నేస్తం. ఇదిగో ఈ తుపాకులు వగయిరాలు వుంచండి. ఆత్మరక్షణకు నవి కొస్తాయి. ఇచ్చి పుచ్చుకోవటాలు నిదానంగా చూసుకుందాంలే అన్నాడు.

"సరే ఇది బాగానేవుంది." అనుకొన్నాడు, వాళ్ళు వాడిచ్చిన సరుకులు నెత్తి నెత్తికున్నాడు.

ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ తన్నుకు దస్తుంటేవహాయంగాదూరగా చూస్తున్నాడు. 'ఏమిటిదంతా?" ఇదంతా చూస్తున్న పెద్ద మనిషడిగాడుసహాయంగాడ్ని. "బిజినెస్‌వ్యాపారం" వళ్ళికిలిలిచాడు సహాయం. "ఆ!" నోరెళ్ళ బెట్టాడా పెద్దమనిషి. "మరేం కావటంటారు? అవన్నీ తుప్పునట్టి తగలడుతున్నాయ్ మరి!" అన్నాడు అతగాడు.

—శ్రీ గన్నవెట్టి వేంకటేశ్వరరావు.

బాల్ బ్యాట్ మింటన్ పోటీలు

బాదుగడ్డ, డిసెంబరు 6

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ డబుల్స్ బాల్ బ్యాట్‌మింటన్ పోటీలు లేదీ 10.1.68 ఉదయము 8 గంటల నుండి యస్. వి. ఎన్. ఎ. హైస్కూలు స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యమున బాదుగడ్డలో ప్రారంభింపబడతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఒకేసారకాలకు చెందక ఉపాధ్యాయులు సమస్తాలు పాల్గొన వచ్చును.

ప్రవేశ రుసుము రు. 6/-ప్రోత్సాహ రుసుము రు 5/-దరఖాస్తులు లేదీ 23.12.67 నాటికి కార్యదర్శి పేర పంపవలెను.

భోజనము, వసతి ఉచితము. వరుసగా మూడు సెంటు గెలుపొందిన వారికి పెనుపతీల్లు బహూకరింపబడుతుంది. విన్నర్సుకు, రన్నర్సుకు మెమ్ సైన్సులో గెలుపొందిన విన్నర్సుకు పెంచి కప్పులు బహూకరింపబడుతాయి. కన్సోలేషన్ బహుమతులు 'అవ'కలవు

శాంతిసూక్తము

శ్రీ దాసరి వేంకటరామారావు

సమర మేఘావృష్ట
రియెనా! గమ్యమొకని
నమవాడనా సుగతి
సుమధురంబు కార్చినది.
ఎవరూ? మతిహీను
డెసలేని కర్చుతో
అదవు "పాటలిటాంపు"
లమెరికా "సేబుపు"ల
అందతో భరతోర్వి
గుండెలో గ్రుమ్మినది.
ఏకోదరులలోన
ఏలరా వైరమ్ము?
మతమౌఢ్య విచ్ఛిన్న
అతుల సంచితమైన
ద్వేషాగ్ని రెక్కొల్పు
వేషమ్ము లేలరా!
ఎవడో ఆంగ్లేయుండు
ఇటనాటి పోయినది
స్వార్థచింతన తోడ
వ్యర్థకలహాంపురము
మొలకెత్తి వెనువృక్ష
మూలమై నిందినది.
కాశ్మీర చర్చరా
ఖండ ధూమములోన
జాతిపారముగోరి
జనసత్యముల నంది
విషఫలమ్ముగ యుద్ధ—
కృషపెంపు జేసినది
మైకమున్ వీడి నిజ
మర్మంబు నరయరా!
ద్రోహ సామ్రాజ్యాల
దుస్తంత్ర మూలమగు
జగడాల మానుకొని
నెగడరా ఘనుడవై.
మూరతోమ్మోతమగు
దారుణ స్కందనము
నిర్మించి నిఖిలోర్వి
నెయ్యమును గూర్చరా!
ప్రగతి నిర్మాతవై
పగటిమిని జూపరా!
జగతి నలుదెసలందు
సుతతి నిర్మించరా!

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ తదుపరి చిత్రం

మీనాక్షమ్మ బాలి చిత్రాన్ని నిర్మించిన రాజలక్ష్మి ప్రొడక్షన్స్ తదుపరిచిత్ర నిర్మాణానికి పన్నాహాలు చేస్తున్నారు. చిత్ర దూడి చిత్రకథను రచనలో నిమగ్నులై వున్నారు. ఈ కార్యక్రమాన్నంతా అత్యంత గోప్యంగా ఉంచుతున్నారు.

ఈ చిత్రం నూతన సంవత్సరారంభంలో సెట్స్‌మీదికి వెళ్ళగలదని విశ్వసించ బడుతున్నది.



జామా నివారిస్తుంది

తలనొప్పి, దగ్గు, జలుబు. ఎక్కడ బాధగా వుంటే అక్కడ జామా రబ్ రుద్దండి. వెంటనే మీకు ఉపశమనం కలుగుతుంది. మెంథాల్, ఉపశమనం చేకూర్చే తదితర ఓషధులు కలిగి వున్నందున జామా వెంటనే పనిచేస్తుంది. వెంటనొప్పులనుకూడా జామా రబ్ తగ్గిస్తుంది. జలుబుచేసి ముక్కు దిబ్బడి వేసినపుడు జామా ఇన్‌హేలర్‌ను పీల్చడంకంటే మించిన ఉపశమన మార్గంలేదు. వెంటనే గుణమిచ్చి, ఉచ్ఛ్వాస నిశ్వాసలకు నీలుగా స్పష్టపరిస్తుంది.

లక్ష్మీ మార్కు జామా ఆయిల్ ఉత్పత్తిదారులే త్రయ్యారుచేసినవి.

అమర్‌చంద్ సోభాచంద్
95, వైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

SP-AM-7

ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనురాగం వుంది! ఎందు కంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసుకుంటుంది. తల్లికీ, బిడ్డకీ కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించక పోవచ్చు. అందుకనే రోజూ ఒక్కో ప్రీనేటల్ కేప్‌స్యూల్ వేసు కోరం చాలా మంచిది.

ప్రీనేటల్ కేప్‌స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్లలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన శక్తి పోషకాహారాన్ని రెడ్‌లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది.

ఒక్క ప్రీనేటల్ కేప్‌స్యూల్ వేసు కుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి...వెల 15 పైసలు మాత్రమే.

ప్రతి ప్రీనేటల్ కేప్‌స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటాయని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికి ఎముకలకీ, రక్త నాళాలకీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.

నెలవారీ ముందు తినుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కాపీలోనే సమాచారమిడి అందియా లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 195, హైదరాబాద్-1 కి వ్రాసినా, మీ మందుల షాపులో గాని తీసుకోవచ్చు.

కుటుంబ శిశువు! ఇవాళ్టి నుంచే

ప్రీనేటల్ కేప్‌స్యూల్

వేసుకోడం ఆరంభించండి. రోజుకు ఒక్కటి చాలు.

Redley రెడ్‌లీ డివిజన్. సయానమిడ్ ఇండియా లిమిటెడ్

CHCR13 T6B